## యూదులులో పురుషులు తమ్ముని స్త్రీలుగా చేయనందున దేవునిని స్తుతిస్తారా?

Key Term
**Beraka** Blessed

అవును, వారు అలా చేస్తారు! యూదులు
ప్రతిరోజు బెరాకాను ప్రార్థిస్తారు. బెరాకా అంటే "స్తోత్రం" అని అర్థము.
**ఇవి ఆ మాటలు:**
నీవు నన్ను ఒక అన్యుడుగా చేయనందకు **స్తోత్రం.**
నీవు నన్ను ఒక స్త్రీగా చేయనందుకు **స్తోత్రం.**
నీవు నన్ను చదువురానివ్యక్తిగా (లేక బానిసగా) చేయనందుకు **స్తోత్రం.**
- T. Berakhot 7.16-18

**సువార్త నాగరికతను మారుస్తుంది!**
యూదా సాంప్రదాయ ప్రార్థనలను పౌలు గుర్తెరిగియున్నాడు. యూదులు ప్రతిరోజు నిద్రలేవగానే తాము స్త్రీలుగా అన్యులుగా బానిసలుగా జన్మించనందునుబట్టి దేవునిని స్తుతిస్తారని పౌలుకు తెలుసు. యేసు సువార్తలో వున్న వాస్తవము మరియు క్రీస్తు సమస్తాన్ని ఏ విధంగా మారుస్తుదో అనే సత్యాన్ని పౌలు గ్రహించియున్నాడు. సాంప్రదాయ సిద్ధాంతపరమైన బెరాకాను అనుసరిస్తున్న యూదుల విషయమై పౌలు (గలతీ.26-29)లో ఈ విధంగా వ్రాసాడు:

"యేసుక్రీస్తు నందు మీరందరూ విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో **యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు. యేసుక్రీస్తునందు మీరందరూ ఏకముగా వున్నారు**. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు"

**శాశ్వతమైన వారసత్వము**
యూదుల సాంప్రదాయాలు ప్రజలను వారియొక్క జాతిపరమైన, సామాజిక హెూదా, లింగబేధమును బట్టి మనుష్యులను తరగతులుగా విభాగించాయి. యూదులుగా వుండుట గొప్ప స్వాతంత్ర్యానికి సూచన. వారిలో పురుషుడు ఉన్నతశ్రేణికి చెందినవాడు. అన్యులు యూదామతాన్ని అవలంభించుట, బానిసలకు స్వేచ్ఛ లభించుట వంటివి వుండేవి. స్త్రీలెన్నటికి (ఆధునిక వైద్యపరముగాగాని లేక సాంకేతిక విజ్ఞానముద్వారాగాని) పురుషులతో సమానులు కానేరరు. బెరాకా పద్దతి స్త్రీలను ఎల్లప్పుడు పక్షపాతధోరణిలోనే వుంచేసింది. బెరాకా మార్పును గూర్చిన పౌలు ప్రవచనములో, క్రీస్తుద్వారా తెరువబడిన ప్రవేశ ద్వారమందు అందరూ స్వేచ్ఛాపరులై ఆశార్వాదమునకు అర్హులయ్యారు.

# క్రీస్తునందు కుమారులు వారసులైయున్నారు!

**“కుమారులు” సంపూర్ణ వారసత్వము!**

కుమారులు .... క్రీస్తునందు .. వారసులైయున్నారు. అనే ఈ పదాలు వాక్యభాగమందు మూలపదాలుగా వున్నాయి. పిల్లలుగా (గలతీ. 3:26)లో పిలువబడుతున్న ఈ పదము గ్రీకులో ‘కుమారులు’గా ***(υìoí)***చెప్పబడింది. దీనిని గూర్చిన స్పష్టత చాలా ప్రాముఖ్యము ఎందుకంటే పౌలు పరిచర్య చేస్తున్న స్థలములో నాగరికతకు సంబంధించిన పరిభాషలో కుమారులకు మాత్రమే సంపూర్ణ వారసత్వము వుంటుందని నమ్ముతారు. జన్మపరమైన జీవనపరమైన స్తితిగతులనుబట్టి కాక కేవలం క్రీస్తునందలి విశ్వాసముద్వారా మాత్రమే విశ్వాసులు “కుమారులుగా” పిలువబడే గొప్ప ఆశీర్వదకరమైన స్తితిలోనికి ప్రవేశిస్తారు. ఆ కుమారత్వములోనే సంపూర్ణ వారసత్వమును గూర్చిన వాగ్ధానము దాగివున్నది.

**క్రీస్తునందు నీవు పొందుకున్న వారసత్వమేమిటి?**

ఆధ్యాత్మిక వారసత్వము ఒక విశ్వాసికి మరొక విశ్వాసికి మధ్య ఎట్టి వ్యత్యాసాన్ని కలిగిస్తుంది? జాతిపరమైన, సామాజికస్థాయిపరమైన, విద్యాపరమైన, ఆర్ధికపరమైన, లింగపరమైన ఇంకా ఎటువంటి వ్యత్యాసాలు క్రీస్తునందలి వారసత్వములో దాగివున్నాయి? **‘ఏది లేదు’** అని లేఖనము చెబుతున్నది. మనమందరము పాపక్షమాపణను, రక్షణను, పరిశుద్ధాత్మను, దైవ సహవాసమును, ఆత్మీయ వరాలను, మరియు పరలోక పౌరసత్వమును పొందుకొనియున్నాము.

**ముగింపు**

పౌలు యూదా ప్రార్ధనల మూలాన్ని మార్చివేసి, బెరాకా ఇక ఎన్నడూ వుండకుండా నిర్జీవపరిచాడు. కేవలం యూదులే స్వతంత్రులని వారిలోని పురుషులే ధన్యులనే సిద్ధాంతాన్ని రూపుమాపాడు. సంఘమందు చేర్చబడువారిలో, ఎవరికి ఎటువంటి భౌతికపరమైన సాంప్రదాయపరమైన స్థాయిలు వుండనవసరములేదు. ఇప్పుడు క్రీస్తునందు అందరూ ప్వతంత్రులుగాను, కుమారులుగాను, వారసులుగాను బెరాకా ధన్యులుగాను వున్నారు!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?